విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టరు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


Telangana సంపుటి:1, సంచిక:203 | volume: 1, Issue:203 | శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ఏఐ వినియోగానికి సమగ్ర మార్గరేఖ అవసరం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో అనైతిక ప్రవర్తనకు అపరిమిత అవకాశాలు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందుకే ఏఐ వినియోగానికి సమగ్ర మార్గరేఖను రూపొందించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను వినియోగిస్తే అది స్వీయ విధ్వంసానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా నిర్వహించిన నాయకుల ప్లీనరీ సమావేశంలో ప్రసంగించిన ప్రధాని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు స్పష్టమైన దిశ, బాధ్యతాయుత వ్యవస్థ అవసరమని చెప్పారు. డేటా సార్వభౌమత్వాన్ని గౌరవిస్తూ పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలని సూచించారు. సాంకేతిక పురోగతితో పాటు నైతిక బాధ్యత కూడా సమానంగా ఉండాలని స్పష్టం చేశారు. “భారత్ బుద్ధుడు జన్మించిన దేశం. సరైన ఉద్దేశం ఉంటేనే సరైన నిర్ణయాలు ఉంటాయని బుద్ధుడు చెప్పారు. అందుకే అందరూ కలిసి ఏఐ వినియోగంపై సమగ్ర దృక్పథంతో ముందుకు రావాలి” అని మోదీ పేర్కొన్నారు. ఏఐను దుర్వినియోగం చేసే అవకాశాలను అరికట్టేందుకు సంస్థలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ బాక్స్ విధానానికి బదులుగా గ్లాస్ బాక్స్ విధానం అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు. భద్రతా ప్రమాణాలు ధృవీకరించగలిగే విధంగా పారదర్శక వ్యవస్థ ఉండాలని, జవాబుదారీతనం స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపారాల్లోనూ నైతిక ప్రవర్తనకు ప్రాధాన్యత కల్పించే విధంగా ఏఐ అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోటీ పరీక్షార్థులకు “వారధి”..




**సిద్దిపేట:** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలవాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేకంగా “హరీష్ అన్న ఉద్యోగ యాప్”ను రూపొందించారు. హైదరాబాద్ వెళ్లి కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా, ఇంటి వద్ద నుంచే ఉచితంగా ఆన్‌లైన్ తరగతులు వినే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను తన స్వంత ఖర్చులతో రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందికి పైగా నిరుద్యోగ యువత ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 57 రకాల పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అవకాశం ఉంటుంది. సుమారు రెండు వేల గంటల వీడియో పాఠాలు, 400 నమూనా ప్రశ్నాపత్రాలు, నాలుగు వేల అధ్యయన పత్రాలు అందుబాటులో ఉంటాయి. రీజనింగ్, గణితం, ఆంగ్లం, సమకాలీన అంశాలు, చరిత్ర, రాజనీతి, ఆర్థికశాస్త్రం, భూగోళ శాస్త్రం తదితర ప్రధాన అంశాలపై పాఠాలు ఉంటాయి. తెలుగు, ఆంగ్ల భాషల్లో వీటిని వీక్షించే సదుపాయం కల్పించారు. ఉద్యోగ ప్రకటనలు, క్యాంపస్ నియామకాల సమాచారాన్ని కూడా యాప్‌లో పొందుపరిచారు. మొదటి విడతలో సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన వెయ్యి మంది యువతకు ఏడాది పాటు యాక్టివేషన్ సదుపాయం కల్పించనున్నారు. ఒకసారి నమోదు చేసుకుంటే ఎన్నిసార్లైనా వీడియోలు వీక్షించవచ్చు. రోజువారీ పరీక్షలు నిర్వహించబడతాయి. సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారు. ఒక్కో విద్యార్థి కోచింగ్, వసతి ఖర్చుల రూపంలో దాదాపు యాభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతున్న నేపథ్యంలో ఈ యాప్ ద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని హరీష్ రావు పేర్కొన్నారు. గతంలో గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్ కానిస్టేబుల్, ఉపాధ్యాయ అర్హత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించినట్లు గుర్తుచేసిన హరీష్ రావు, అదే స్ఫూర్తితో సాంకేతిక వేదిక ద్వారా యువతకు మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఈ యాప్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## జీవశాస్త్ర రంగానికి పెద్దపీట –చౌక మందులే లక్ష్యం



- ఏఐ, డేటా సెంటర్లకు మౌలిక సదుపాయాలపై దృష్టి...
- నిరుపేదలకు అందుబాటు ధరల్లో ప్రాణాధార ఔషధాలు...
- బయో ఏషియా 23 సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు...

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఏఐ మరియు డేటా సెంటర్ల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. జీవశాస్త్ర రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ తక్కువ ఖర్చుతో ఔషధాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. బయో ఏషియా 23 అంతర్జాతీయ సదస్సులో మాట్లాడిన మంత్రి, నిరుపేదలకు చౌకగా ప్రాణాధార మందులు అందించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, పెట్టుబడుల సమన్వయంతో రాష్ట్రాన్ని జీవశాస్త్ర రంగంలో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఏఐ ఆధారిత పరిశోధనలు, డేటా ఆధారిత వైద్య పరిష్కారాలు భవిష్యత్ వైద్య రంగానికి దిశానిర్దేశం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, విద్యాసంస్థలు కలిసి పనిచేస్తే ఔషధ రంగంలో నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని వివరించారు. తెలంగాణను జీవశాస్త్ర, ఔషధ రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని మంత్రి తెలిపారు. సమగ్ర ప్రణాళికతో జీవశాస్త్ర రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన, అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

## ప్రపంచ ఆహార భద్రతలో భారత్ కీలక పాత్ర



**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆహార భద్రతకు బలమైన, విశ్వసనీయ స్థంభంగా ఎదుగుతోందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో హర్యానా నుంచి మడగాస్కర్‌కు ఏడు వేల మెట్రిక్ టన్నుల పోషక బియ్యం గింజలను ఎగుమతి చేయడం దేశ సామర్థ్యాన్ని చాటిందన్నారు. పోషక బియ్యం గింజలు అనేవి విటమిన్లు, ఖనిజాలు వంటి పోషక పదార్థాలతో సమృద్ధిగా తయారుచేయబడినవి. ఇవి కుపోషణ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ ఎగుమతి ద్వారా భారత్ ప్రపంచ దేశాలకు పోషకాహార భద్రత అందించే దిశగా ముందడుగు వేసిందన్నారు. ఆత్మనిర్భర వ్యవసాయం, రైతుల ఆదాయ వృద్ధి, సాంకేతిక పురోగతి అనే మూడు లక్ష్యాలతో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివరించారు. రైతులు ఉత్పత్తి చేసే ధాన్యాలకు అంతర్జాతీయ మార్కెట్లలో పెరుగుతున్న డిమాండ్ దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నదన్నారు. వికసిత భారత లక్ష్య సాధనలో భాగంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ దేశాలతో సహకారాన్ని విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పోషక బియ్యం ఎగుమతి భారత ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికపై మరింతగా పెంచిందని తెలిపారు.

## బ్లేడ్‌తో చేతులు కోసుకున్న 35 మంది విద్యార్థులు



**రాయ్‌పూర్:** ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు బ్లేడ్‌తో తమ చేతి మణికట్టుపై కోసుకున్న ఘటన ఛత్తీస్‌గఢ్‌లో కలకలం రేపింది. బాలబాలికలు కలిపి మొత్తం ముప్పై ఐదుగురు విద్యార్థులు ఈ చర్యకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన ధమ్తారి జిల్లాలోని దహ్దాహ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. ఆరవ తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న ఇరవై ఒకరు బాలురు, పద్నాలుగు మంది బాలికలు గత నెల రోజులుగా ఒకరిని చూసి మరొకరు ఈ చర్యను అనుసరించినట్లు వెల్లడైంది. ఫిబ్రవరి పదమూడో తేదీన తల్లిదండ్రులు పిల్లల చేతులపై గాయాలను గమనించి ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో బ్లేడ్‌లు ఎలా చేరాయన్న ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల గాయాలను వారాలపాటు ఉపాధ్యాయులు గమనించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. విషయం విద్యాశాఖ అధికారుల దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక బృందం పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టింది. గేమింగ్ ఛాలెంజ్ లేదా మాదకద్రవ్యాల ప్రభావం లేదని అధికారులు ప్రాథమికంగా పేర్కొన్నారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ అందించినట్లు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పిల్లల మానసిక స్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరుతో నకిలీ సంస్థలపై కఠిన చర్యలు




**న్యూఢిల్లీ:** తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఘటనను కమిషన్ ప్రస్తావించింది. ఢిల్లీ ప్రభుత్వంతో రెండు వేల ఇరవై రెండులో ‘నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్’ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ రిజిస్టర్ అయిందని ఫిర్యాదులు అందినట్లు తెలిపింది. ఆ సంస్థకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని వెల్లడించింది. కర్ణాటకకు చెందిన ఒక వ్యక్తి ఆ సంస్థకు రాష్ట్ర చైర్మన్‌గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని పేర్కొంది. ఈ వ్యవహారంపై సుమోటోగా విచారణ చేపట్టిన కమిషన్, ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని అభిప్రాయపడింది. తమ సంస్థలో భాగమని లేదా గుర్తింపు పొందిన సంస్థలని ప్రజల్లో భ్రమ కల్పించడం వల్ల కమిషన్ విశ్వసనీయత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాకుండా నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసి, పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని ఆదేశించింది. ముఖ్యంగా ఢిల్లీలో రిజిస్టర్ అయి కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థపై తీసుకున్న చర్యల వివరాలను రెండు వారాల్లో సమర్పించాలని ఆ రాష్ట్రాల ఉన్నతాధికారులను కోరింది.

## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



**-కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్...**

**కల్వకుర్తి. ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ రంజాన్ మాసంనేటినుంచిప్రారంభమయింది.నేటి నుండి దేశ వ్యాప్తంగా ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్న నేపధ్యంలో ముస్లిం సోదర, సోదరులకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ నాయక్ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్'మరింతగాపరిఢవిల్లాలన్నారు.దైవప్రార్థనలతోసామరస్యం,శాంతిసౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.నేటి నుంచి నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తిశ్రద్దలతో కఠోర దీక్షతో ఉపవాసాలు ఉంటారని, తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇఫ్తార్‌తో ఉపవాస దీక్షముగుస్తుందన్నారు.పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించినఈమాసంలోప్రపంచంలోనిముస్లింలందరూ ఉపవాస దీక్షలో ఉంటారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ గారు పేర్కొన్నారు.ఈ మాసంలోభక్తిప్రపత్తులు,ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాసదీక్షలుకొనసాగిస్తారని వివరించారు.తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని తెలిపారు.నాటి బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారన్నారు. ఈ సందర్భంగా కర్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ ముస్లింసోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**-హ్యూమన్ రైట్స్....**

**మధిర ఫిబ్రవరి19( మన వార్త):**సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు హ్యూమన్ రైట్స్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈరోజు మధిరలోని పీడీఎం కోర్టు ప్రాంగణంలో ప్రచార రథాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా గౌరవనీయులైన జడ్జి దీప్తి వేముల హాజరై, ప్రచార రథానికి జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ ప్రచార ర్యాలీలో మధిరకు చెందిన న్యాయవాదులు, హ్యూమన్ రైట్స్ వారు పెద్ద సంఖ్యలో పాల్గొని, బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని సందేశం ఇచ్చారు. సమాజం మొత్తంగా కలిసికట్టుగా ముందుకు వస్తేనే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు,హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్), సీడీపీవో సూపర్వైజర్లు,కోర్టు సిబ్బంది,పి.ఎల్.వి లు,తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ ఎన్నికపై కమిషనర్ కు పిర్యాదు చేసిన కౌన్సిలర్



**జహీరాబాద్, ఫిబ్రవరి 19 (మన వార్త):** జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు వార్డు కౌన్సిలర్ స్రవంతి రవికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో అవకతవకలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా సాగిన ఈ ఎన్నికను రద్దు చేసి, తిరిగి కొత్తగా ఎన్నిక నిర్వహించాలని 27 వ వార్డు కౌన్సిలర్ స్రవంతి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ను కలిసి రాత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికల నిబంధనలు (2020) ప్రకారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో ఓటింగ్ కోసం కౌన్సిలర్ల పేర్లను ఖచ్చితంగా అక్షర క్రమంలో పిలవాలని, అక్షర క్రమం ప్రకారం తన పేరు మొదటి స్థానంలో రావాల్సి ఉండగా, రిటర్నింగ్ అధికారి నిబంధనలను ఉల్లంఘించి పేర్లను పిలిచారని స్రవంతి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి కి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల అధికారులు వ్యవహరించారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని దుయ్యబట్టారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019, సెక్షన్ 14(3), రూల్ 4 నిబంధనలను రిటర్నింగ్ అధికారి ఉల్లంఘించారని, తద్వారా ఈ ఎన్నిక ప్రక్రియ మొత్తం చట్ట విరుద్ధంగా మారిందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికైన మొహమ్మద్ యూనుస్ ఎన్నికను చెల్లనిదిగా తక్షణమే ప్రకటించాలని, పారదర్శక పద్ధతిలో మళ్ళీ కొత్తగా ఎన్నిక నిర్వహించాలని ఆమె వివరించారు. న్యాయం జరిగే వరకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడే వరకు తన పోరాటం ఆగదని, ఈ విషయంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని స్రవంతి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 19, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల లో భాగంగా గురువారం రథోత్సవం,చక్రతీర్థం,పూర్ణాహుతి,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి,ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు గోలి నరేందర్, రోజా శ్రీనివాస్, మాట్లాడుతూ అందరికీ శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహంఉండాలని, పురాతన ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసమని, బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో ఆలయ పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని ఇందుకు దాతలు ముందుకు వచ్చారని ఇంకా విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ, సభ్యులను సంప్రదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పురోహితులు ఆలయ ధర్మకర్త వెంకట నరసింహ శర్మ, మాజీసర్పంచ్ రాములు గౌడ్,సృజన్ శర్మ, తమ్మలి వీరేశం, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, గుడాల అశోక్, మహిపాల్ రెడ్డి, కుమార్, యాదవరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ రఘునందన్ రావు పై ఆరోపణలు చేస్తే నాలుక చీరేస్తాం: బీజేపీ నేత నందన్ గౌడ్




**గజ్వేల్ ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి** కోట మైసమ్మ సాక్షిగా సవాల్‌డ ప్రతాప్ రెడ్డికి బీజేపీ నేతల ఘాటు హెచ్చరిక సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కోట మైసమ్మ దేవాలయం వద్ద గురువారం బీజేపీ రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ, రఘు నందన్ రావు పై ప్రతాప్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 2009 నుంచి రాజకీయాల్లో ఉన్న ప్రతాప్ రెడ్డి ప్రయాణం గజ్వేల్ ప్రజలకు తెలియదనుకోవడం పొరపాటని, రాజకీయ బ్రోకర్‌గా వ్యవహరిస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్న వ్యక్తి రఘునందన్ రావుపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.తూప్రాన్ మున్సిపాలిటీలో మూడు కోట్ల రూపాయలు తీసుకున్నట్టు ఆరోపణలు చేసిన ప్రతాప్ రెడ్డి, కోట మైసమ్మ దేవాలయం వద్దకు వచ్చి ఒట్టు చెప్పాలని బహిరంగ సవాల్ విసిరారు. మేము దేవాలయం ముందు చర్చకు సిద్ధంఉ నువ్వు సిద్ధమా అని ప్రశ్నించారు.ప్రజల్లో అనునిత్యం ఉండే నాయకుడు రఘునందన్ రావును ఓర్వలేకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ నాయకులు లేదా కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.చైర్మన్ పదవి కోసం నాయకులను అమ్ముకున్న వ్యవహారంపై ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే బహిర్గతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్ ,ఎల్కంటి సురేష్ బీజేపీ ములుగు మండల అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,బీజేపీ జిల్లా నాయకులు కోదండం శ్రీనివాస్ రెడ్డి ,బీజేవైయం మండల అధ్యక్షులు జూపల్లి సాయికిరణ్,నవీన్ రాజేశ్వరీచరి,కరుణాకర్ ఆనంద్ సాయి తదితరులు పాల్గొన్నారు

## ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ప్రజా పాలనకు లభించిన గౌరవం



**-కాంగ్రెస్ నేతలు....**

**-మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సామినేని సుజాత రామనాథం....**

**మధిర, ఫిబ్రవరి 19 ( మన వార్త),:**మధిర మున్సిపల్ చైర్ పర్సన్ గా సామినేని సుజాత రామనాథం,వైస్ చైర్మన్ గా కోనా ధని కుమార్,పాలకవర్గ సభ్యులు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు,మధిర పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా కొలువుదీరిన నూతన పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలతొ సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.మధిర అభివృద్ధికి చైర్మన్,ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ప్రజా పాలనకు లభించిన గౌరవమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,నిడమానూరు వంశీకృష్ణ,పారుపల్లి విజయ్,దుంప వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.21 వార్డుల్లో కాంగ్రెస్ కుటమి గెలుపు సంచలనం మధిర మున్సిపాలిటీలో 22 వార్డులకి ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి 21 స్థానాల్లో గెలుపొంది సంచలనం నమోదు చేసింది.కాగా ఈనెల 16న జరిగిన చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో పాలకవర్గ సభ్యులు చైర్మన్ గా సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ గా కోన ధని కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోక అదే రోజు సుజాత-ధని కుమార్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**చందుర్తి, ఫిబ్రవరి 19, మన వార్త.**చందుర్తి మండల పరిధిలోని, రామారావు పల్లి, ఎన్గల్, జోగాపూర్, కిష్టంపేట,గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కిష్టంపేట గ్రామం లో అరే క్షత్రియ సంఘం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి, దేశభక్తికీ,వీరత్వానికి, దైవభక్తికి మారుపేరు,శివాజీ మహారాజ్ 17 ఏళ్ల చిరుప్రాయంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ, మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారి దురాగతాలకు చరమగీతం పాడారనిగుర్తుచేశారు. భారతదేశంలో మరాఠ సామ్రాజ్యాన్ని స్థాపించిన అలాంటి మహనీయుడి స్ఫూర్తి తీసుకొని హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామారావు పల్లె సర్పంచ్ నారాగుల వాణి -గంగస్వామి, కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు, జోగాపూర్ సర్పంచ్ షహనాజ్ -సమీర్ కుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,నాయకులు, శివాజీ యూత్ సంఘ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు పార్వతి నరసింహ కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండ



**కల్వకుర్తి. ఫిబ్రవరి 19. మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలో రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ పార్వతీ నరసింహ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ అట్టి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తన ట్రస్టు ద్వారా తక్షణ సాయంగా మృతుడు పార్వతి నరసింహ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఏలాంటి సహాయ సహకారాలు చేయడానికి అయినా ముందుంటానని అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అండగా ఉండడమే కాకుండా తన ట్రస్ట్ ద్వారా ఐదువేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ . నాయకులు మంగళపల్లి నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 12 మంది వ్యక్తులకి రూ. 1,22,500 జరిమానా



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 19, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 12 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం19-ఫిబ్రవరి-2026 రోజున సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి రూ.1,22,500- జరిమానా విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరు వ్యక్తులకి ఒక్కొక్కరికి రూ. 5,000- చొప్పున మొత్తం రూ. 10,000/- జరిమాన విధించినారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ.రోడ్డుప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000- రూపాయలజరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సమయపాలన పాటించని మద్యం దుకాణాలపై చర్యలు తప్పవు...




**-ఎక్సైజ్ సీఐ నరేందర్...**

**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి)** రామయంపేట సర్కిల్ పరిధిలోని ఏడు మండలాలలో 15 మద్యం దుకాణాలు ఉన్నాయని సమయపాలన పాటించని మద్యం దుకాణాలపై చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ నరేందర్ హెచ్చరించారు, చిన్న శంకరంపేట మండలంలోని శ్రీ లక్ష్మీ తిరుమల మద్యం దుకాణానికి సమయ పాలన లేకుండా పోయింది దుకాణాన్ని తెరిచే సమయం కంటే ముందే తెరవడం, మూసివేసే సమయం కంటే ఆలస్యంగా మూసివేయడం జరుగుతుంది, ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ నరేందర్ ను వివరణ కోరగా తమ దృష్టికి ఇప్పుడే రావడం జరిగిందని సమయపాలన పాటించాలని దుకాణాలపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష...




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 19, మన వార్త ప్రతినిధి** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో పిఎం శ్రీ పథకం కింద జిల్లాలో పలు ప్రభుత్వ విద్యాలయాల్లో చేపడుతున్న పనుల పురోగతి గూర్చి జిల్లా విద్యాశాఖ, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పి ఎం శ్రీపథకంద్వారా34విద్యాలయాల్లో చేస్తున్న సైన్స్ ల్యాబ్స్, మరుగుదొడ్లు, భవిత కేంద్రాలు పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆయా స్థాయిలో నిర్మాణ పనులను పూర్తి చేసుకుని వెంటనే బిల్లు అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో 22 కస్తూర్బా గాంధీ విద్యాలయాలలోచేపడుతున్న పనులు సైతం 100 శాతం పనులు పూర్తి చెయ్యాలని ఆయా స్థాయిలో ఉన్న నిర్మాణాలు బిల్లులు అప్లోడ్ చెయ్యాలని, ప్రతి నిర్మాణం నాణ్యత చాలా ముఖ్యం అని కాంట్రాక్టర్ లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాల వేగంగా పూర్తి చేసేలా చర్యలుతీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి రామస్వామి,ఈడబ్ల్యుఐడీసీ ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19 మనవార్త ప్రతినిధి** ఆరే ల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ మహారాజ్ 396.వ జయంతి వేడుకలు పురస్కరించుకొని, మండలంలోని చింతలపల్లి, దామెర, ఆరేపల్లి, సూరారం, గ్రామాల్లో ర్యాలీ, కోలాటంతో, నగర సంకీర్తన చేసి, మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహం వద్ద భవాని మాత జెండా ఆవిష్కరించారు. అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్, లు మాట్లాడుతూ, చత్రపతి శివాజీ గెరిల్లా పోరాటంలో ఆరితేరిన వాడు, చిన్న వయసులోనే చత్రపతిగా దేశాన్ని ఏలాడని గుర్తు చేశారు. ఆయన పేద ప్రజల కోసం చేసిన సేవలను మరవలేమన్నారు. చత్రపతి శివాజీ ఒక్క ఆరె కులస్తులకే కాదు, జాతీయ ప్రజలందరికీ ఆరాధ్య దైవం అని కొనియాడారు. చత్రపతి శివాజీ విగ్రహం కోసం అహర్నిశలు కృషి చేసి అనారోగ్యంతో మరణించిన బుస్సారి వీరన్న, సోలంక రాజేశ్వరరావు లకు నిమిషం పాటు మౌనం పాటించి వారి సేవలను తలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడితాడి రాజు, రాష్ట్ర కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుక్కినే సంతాజి, హింగే శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు హింగే భాస్కర్, సుక్కిన సుధాకర్ రావు,నాయకులు బూర్గుల రామారావు, అంబిరి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, కడారి రాజు, స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య శేషు, చింతలపల్లి సర్పంచ్ బొంకురి రజిత రవీందర్, నాయకులు ఎనకమూరి బిక్షపతి, అంబిర్ చందర్రావు, లడే శంకర్రావు, రాజు, ఫిరోజ్, వరికల కృష్ణ, గొర్రె మహేందర్, అల్లకొండ రాజు, యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...




**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 19, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల పరిధిలోని అందె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, అధ్యక్షతన జరిగినా సమావేశం లో మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు, సర్పంచ్ కడారి యాదగిరి, చేతుల మీదుగా విద్యార్థుల ఫోటో తో కూడిన 2026 క్యాలండర్ ను ఆవిష్కరణ చేశారు. మండల విద్యాధికారి ప్రవీణ్ బాబు ముఖ్య అతిథిగాహాజరై,మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలకు దిటుగా,నిష్ణాతులైన ఉపాధ్యాయు లు అంకిత భావముతో పనిచేస్తు, విద్యను, అందిస్తూన్నారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల ఫోటో తో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడంఅభినందనియమని,గత సంవత్సర కాలంలో పాఠశాలలోచేసినకార్యక్రమలను, విద్యప్రణాళిక ను చూపే విధముగా,పాఠశాలవిద్యార్థులకు, సర్వతోముక విద్యా అభివృద్ధి, జ్ఞాన సాముపర్జన, అందిస్తున్నరనీ,114 మంది విద్యార్థుల సంఖ్యను పెంచడంగొప్పవిషయమని,పాఠశాలలో సాంస్కృతిక అముషాలపై ఆటలు పాటలు నేర్పించడం,గొప్పవిషయమని,పాఠశాలఉపాధ్యాయులును, విద్యార్థులా తల్లితండ్రులును అభినందించారు. ఈకార్యక్రమం లో కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ,చంద్రమౌళి, రాజేశ్వర్,జాషువా, పాఠశాల చైర్మన్, స్వర్ణ, సర్పంచ్ మాట్లా పర్శరాములు, ప్రవీణ్, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎంపీ, పిఎంపీలు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) ఫిబ్రవరి 19**తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి పి ఎం పి ఉమ్మడి సంఘాల వేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం సార్ సౌజన్యంతో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజా నరసింహ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్య మిత్రుల మీద టీజీఎంసి మరియు ఎస్ఓటి పోలీసుల దాడులు ఆపాలని వారిని సవినయంగా కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి ఈ విషయాల మీద కోదండరాం సార్ గారితో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చప్పరి శంకర్ ముదిరాజ్ .బాల బ్రహ్మాచారి పులగం మోహన్ , రాష్ట్ర నాయకులు మరియురవిశంకర్ , .కే భాస్కర్ గారు కే రవీందర్ గౌడ్ , చంద్రం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు...



**రామయంపేట ఫిబ్రవరి 19 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 386 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్ పర్సన్ గజవాడ లావణ్య, వైస్ ఛైర్ పర్సన్ నవనీత ముఖ్య అతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, కౌన్సిలర్లు, పలు పార్టీలకు చెందిన నాయకులు, శివాజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు, చత్రపతి శివాజీ స్త్రీల రక్షణ కోసం హిందువుల రక్షణ కోసం కష్టపడ్డ గొప్ప వ్యక్తి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ నవనీత గణేష్, కౌన్సిలర్లు చౌదరి చరిత, శంకర్ గౌడ్, శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు నవత్ మహేష్, బొందుగుల రాజు, దోమకొండ శ్రీనివాస్, దోమకొండ రాములు, విశ్వహిందూ పరిషత్ పబ్బ సత్యనారాయణ, దామోదర్ రావు, నరేందర్, మద్దెల రమేష్, ఎస్.కె అహ్మద్, జొన్నల బాలు, ఉమామహేశ్వర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, చింతల శేఖర్, దామోదర్, యాదగిరి, అనిల్, కార్తీక్, భాను, అనంతలక్ష్మి లావణ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కలెక్టర్ చొరవ నీతి ఆయోగ్ బహుమతితో బాలికలకు సైకిళ్లు

**– నీతి ఆయోగ్ అవార్డు నిధులతో 54 మంది విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ...**

**భద్రాచలం. ఫిబ్రవరి 19.( మన వార్త ప్రతినిధి ).**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రవాణా సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాల నుంచి ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు, నీతి ఆయోగ్ అవార్డు నిధుల ద్వారా జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ చొరవతో సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తెలిపారు. గురువారం



దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలోని సూది రెడ్డి, నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో బి. రాహుల్‌తో కలిసి 54 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామాల్లోని నిరుపేద విద్యార్థినిలు ప్రతిరోజూ కష్టపడి పాఠశాలకు హాజరై చక్కగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించడం వల్ల ఈ పాఠశాలకు గొప్ప గుర్తింపు వచ్చిందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ క్రమశిక్షణతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల చదువు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నదని పేర్కొంటూ, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న గురువులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీలకు గతంలో కూడా కలెక్టర్ల చొరవతో దాదాపు 300 సైకిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రవాణా సౌకర్యం లేకపోయినా మారుమూల గ్రామాల నుంచి విద్యార్థినిలు శ్రమపడి పాఠశాలకు వచ్చి మంచి ఫలితాలు సాధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ గమనించి, విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రుల అభిప్రాయాలతో ఒక డాక్యుమెంటరీ రూపొందించి నీతి ఆయోగ్ వెబ్‌సైట్‌లో పొందుపర్చారని వివరించారు. ఆ డాక్యుమెంటరీ "యూజ్ కేస్ ఛాలెంజ్" కార్యక్రమంలో ప్రదర్శితమై ఉత్తమ పురస్కారం సాధించడంతో పాటు, నీతి ఆయోగ్ జిల్లా కలెక్టర్‌ను అభినందిస్తూ రూ. 3 లక్షల నగదు బహుమతిని ప్రకటించిందన్నారు. ఈ బహుమతి మొత్తాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిల చదువుకు ఉపయోగపడాలనే సంకల్పంతోనే 54 సైకిళ్లను జిల్లా పరిషత్ హై స్కూల్ నర్సాపురం మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ పర్ణశాల విద్యార్థినిలకు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థినిలు మరింతగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి సంజీవరావు నవనీత్, మండల అభివృద్ధి అధికారి వివేక్, మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి చందానగర్‌లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 19, (వన వార్త ప్రతినిధి)**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ డివిజన్ లో మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కేంద్రంగా నిలిచిన పీజేఆర్ స్టేడియం ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ వేడుకలను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఘన నివాళులు శివాజీ స్ఫూర్తి సందేశాలు కార్యక్రమ ప్రారంభంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని, దేశ రక్షణ కోసం చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, ధర్మ పరిరక్షణ, న్యాయం కోసం పోరాట స్ఫూర్తి పెంపొందించడంలో శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శమని జైపాల్, పేర్కొన్నారు. భారీ బైక్ ర్యాలీతో నగరం మార్మోగింది జయంతి వేడుకల్లో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ముఖ్య అతిథి వి జగదీశ్వర్ గౌడ్,పాల్గొనడంతో. జై భవాని జై శివాజీ శివాజీ మహారాజ్ కి జై నినాదాలతో యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. కాషాయ జెండాలతో, శివాజీ చిత్రాలతో అలంకరించిన వాహనాలు నగర వీధుల్లో ఆకర్షణీయంగా కనిపించాయి. ర్యాలీ మార్గమంతా ప్రజలు స్వాగతం పలుకుతూ హర్షధ్వానాలు చేశారు. స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి భావనను చాటుకున్నారు. యువతకు స్ఫూర్తిహా సమాజానికి ఐక్యత ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి,హా మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, ధైర్యం, స్వాభిమానాన్ని పెంపొందించడమే ఇలాంటి జయంతి వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత బలపడుతుందని, యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. విస్తృతంగా పాల్గొన్న ప్రజలు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డీ,మాజీ కౌన్సిలర్ సునీత రెడ్డీ, సీనియర్ లీడర్లు ప్రభాకర్ రెడ్డి, అనిత రెడ్డీ, మహిపాల్, శ్రీదేవి,శాంత,జయ, మహిపాల్ యాదవ్, శ్రీహరి, సౌందర్య రాజన్, శివ, నర్సింగ్, మధు కుమార్,చంద్ర, రాజమౌళి, ఉదయ్ కిరణ్, విలమంచిలి, రవి,కిషోర్,కవిరాజ్, కే ఎస్ ఆర్ యువసేన సభ్యులు గుర్రపు శ్రీకాంత్, సాధి శ్రీకాంత్ రెడ్డి, మిరియాల కిషోర్, శివ, కొండ, ఆనంద్, లక్ష్మణ్, సుధాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పిన ఈ వేడుకలు ప్రజల్లో విశేష స్పందన పొందాయి. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాంతంలో ఐక్యత, ఉత్సాహం, దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించిందని పాల్గొన్నవారు తెలిపారు..

## వింత పురుగు మనిషి ముఖంలాగా కనిపించిన దృశ్యం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 19** సిరికొండ మండలం తాళ్ల రాముడు గ్రామానికి చెందిన నక్క అజయ్ అతను ఒక పొలం దగ్గర చెట్టు కింద కాసేపు విశ్రాంతి తీసుకుందామని చెట్టు కింద కూర్చున్నప్పుడు ఒక వింత పురుగు కనిపించింది. ఆ వింత పురుగు ▯ మనిషి ముఖం లాగా కనిపించిన ఆశ్చర్యకర దృశ్యం!మన గ్రామ పరిసర ప్రాంతంలో ఓ విచిత్రమైన పురుగు కనిపించడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది. చేతిలో పట్టుకున్నప్పుడు ఈ చిన్న పురుగు ఆకారం మనిషి ముఖాన్ని పోలి ఉండటం ప్రత్యేకతగా మారింది. తెల్లని రంగుతో పాటు నలుపు డిజైన్‌లు, మధ్యలో పసుపు రంగు మచ్చ ఉండటం వలన ఇది చూడటానికి ఒక చిన్న "మనిషి ముఖం"లా కనిపిస్తోంది. నిపుణుల ప్రకారం ఇది ఒక రకమైన కవచపు పురుగు (shield bug) జాతికి చెందినదై ఉండొచ్చని భావిస్తున్నారు. ఇలాంటి పురుగులు సాధారణంగా మొక్కలపై నివసిస్తూ వాటి రసాన్ని పీలుస్తాయి. మనుషులకు పెద్దగా హానికరం కాకపోయినా, పంటలకు కొంత నష్టం కలిగించే అవకాశం ఉంది. గ్రామస్థులు ఈ పురుగును చూసి ఆశ్చర్యపోతూ, ప్రకృతిలోని వైవిధ్యాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు. ప్రకృతిలో ప్రతి చిన్న జీవిలో కూడా ఒక ప్రత్యేకత ఉంటుంది. అని పెద్దలు చెబుతున్నారు.

# న్యవనంది చౌరస్తా వద్ద రెండు బైకులు ఢీ ఒకరి పరిస్థితి విషమం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) ఫిబ్రవరి 19** సిరికొండ మండలం తేదీ. 18-2-2026 న్యాయానంది చౌరస్తా వద్ద సాయంత్రం రెండు బైకులు పరస్పరం ఢీకొన్నాయి. మైలారం గ్రామానికి చెందిన అన్వేష్, జగదాంబ తాండాకు చెందిన మోతీలాల్ ప్రయాణిస్తున్న బైకులు ఒకదానికొకటి గుద్దుకోవడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు అక్కడ ఉన్న ప్రజలు సమాచారం. అందించారు అక్కడ జరిగిన రెండు బైకుల యాక్సిడెంట్ సమాచారం ఇంకా పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పెద్దవాల్గోట్ గ్రామ మైనారిటీలకు నూతన బోరు వేయించిన సర్పంచ్

**–పెద్దవాల్గోట్ గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్...**



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 19** సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ మైనారిటీలకు.ఎలాక్షన్ లో చేసిన వాగ్దానం.ప్రకారం తేదీ. 18.2.2026 రోజున మైనారిటీ షాధికానా వద్ద బోర్ వేయించడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో.... గ్రామసర్పంచ్,ఉపసర్పంచ్,గ్రామ కార్యదర్శి, కారోబార్, వార్డు సభ్యులు.మండల కిసాన్ కేత్ అధ్యక్షులు.నర్సారెడ్డి మరియు.మైనారిటీ అధ్యక్షులు లియకత్ అలీ, మైనారిటీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# శ్రీరామనవమికి గిరి మాల్ ప్రారంభానికి ప్రణాళికలు




**భద్రాచలం, ఫిబ్రవరి 19. (మన వార్త ప్రతినిధి).**గిరిజన గ్రామాల్లో లభించే కల్తీ లేని అటవీ ఫలాలు, తృణధాన్యాలు మరియు మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను ప్రజలకు సరసమైన ధరలకు అందించేందుకు భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో "గిరి మాల్" ఏర్పాటు చేయనున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తెలిపారు.గురువారం పట్టణంలోని గిరి బజార్ ప్రాంగణంలో రూ.15 లక్షల వ్యయంతో మోడల్ గిరి మాల్‌కు అదనపు స్టోర్ రూమ్ నిర్మాణానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్, యూనిట్ అధికారుల సమక్షంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో గత సంవత్సరం ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశామని చెప్పారు. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ రూ.కోటి మంజూరు చేసినట్లు తెలిపారు.గిరిజన గ్రామాల్లో ఆదివాసీలు సేకరించే కల్తీ లేని ఇప్పపువ్వు, కరక్కాయలు, తృణధాన్యాలు దళారుల పాలుకాకుండా నేరుగా విక్రయించే వేదికగా గిరి మాల్ నిలుస్తుందని అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే సబ్బులు, షాంపూలు, పచ్చళ్ళు, ఇతర ఆహార పదార్థాలకు మార్కెట్ అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు.ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన వనరులను వినియోగించి మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు గిరి బజార్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి రకమైన గిరిజన ఉత్పత్తి ఒకే చోట లభించేలా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీరామనవమి పండుగ నాడు గిరి మాల్ ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు గిరి మాల్‌ను సందర్శించి గిరిజనుల ఉత్పత్తులను కొనుగోలు చేసి వారికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం సర్పంచ్ పూణెం కృష్ణ, డిటిఆర్‌వో ఎఫ్.ఆర్. లక్ష్మీనారాయణ, హెచ్ఎన్టిసి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డీఎంజీసీ సమ్మయ్య, పీవీటీజీ అధికారి గన్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, జీసీడీఓ అలివేలు మంగతాయారు, జేడీఎం హరికృష్ణ, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఈవో జిపి శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, డిఈ హరీష్, టీఏ శ్రీనివాస్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జీసీసీ మేనేజర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి పంటలను సందర్శించిన కలెక్టర్



**బూర్గంపాడు,మనవార్త:** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామ ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి, మేడిపల్లిఉదయ్, పోతిరెడ్డి వెంకట్రాంరెడ్డి పంటలను గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జితేస్ వి పటేల్ సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ మిర్చిని మంగళవారం నాడు కలెక్టర్ కు అందజేయగా అట్టి మిర్చి నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయుటకు నేడు శ్రీకారం చుట్టారు. ఆర్గానిక్ పంటల సాగు పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలు సందర్భాల్లో రైతులతో ముచ్చటించినట్టు పోతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్గానిక్ వినియోగం వల్ల ఆరోగ్యంతో కూడిన ఆదాయం లభిస్తుందని అన్నారు. అదేవిధంగా రైతులు ఒక్క పంట మీదే ఆధారపడకుండా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పామ్ ఆయిల్, తేనెటీగల పెంపకం, చేపల పెంపకం వంటి మొదలగు అదనపు ఆదాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఆర్గానిక్ పంటలకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధర లభిస్తుందని అన్నారు. రైతులు ప్రాణాంతకమైన రసాయన ఎరువులను వీడి, సేంద్రీయ ఎరువులను వాడి అధిక దిగుబడులు సాధించాలని రైతులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీపురం, ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి దంపతులు, మేడిపల్లి ఉదయ్, ఎంపీడీవో జములారెడ్డి, తాసిల్దార్ ప్రసాద్, అగ్రికల్చర్ అధికారి ఏడీఏ తాతారావు, ఇంటెలిజెన్స్ అధికారి అంజిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదం రమేష్ రెడ్డి తదితర రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ



**ముస్తాబాద్ మన వార్త ఫిబ్రవరి 19** రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒకే విగ్రహ ప్రతిష్ఠకు సమిష్టిగా సహకరించిన గ్రామ యువకులను అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ వార్డు సభ్యులు యువకులు ప్రజలు పాల్గొన్నారు

## మహిళలకు టైలరింగ్ ట్రైనింగ్ ఇస్తున్న లిటిల్ కాస్ ఎన్జీఓ



**వాజేడు పిబ్రవరి 19 మనవార్త** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మహిళలు స్వయం ఉపాధి పొందాలని లిటిల్ కాస్ ఎన్జీఓ వారు వాజేడు మండల పోలీస్ స్టేషన్లో 81 వ సిఆర్పిఎఫ్ బెటాలియన్ సహకారంతో 34 మంది మహిళలకు 4 లక్షల రూపాలయతో 34 కుట్టు మిషన్లు ఏర్పాటు చేసారు.లిటిల్ కాస్ ఎన్జీఓ నిర్వాహకులు నిదానపల్లి ప్రసాద్ మాట్లాడుతు ఈ స్కిల్ డవలప్మెంట్ కార్యక్రమం 20 రోజుల ఉచిత శిక్షణ ఇస్తూ,శిక్షణ అనంతరం కుట్టు మిషన్తో పాటు,శిక్షణ పొందిన సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు.కుట్టు మిషన్ తో దుస్తులు కుట్టుకుంటూ స్వయం ఉపాధి కల్పంచుకొని వాళ్ళ కళ్ళమీద నిలపడేలా చేయడానికి ముందుకు వచ్చిన 81 వ సిఆర్పిఎఫ్ బేటాలియన్ వారికీ ధన్యవాదములు తెలిపారు. 81 వ సిఆర్పిఎఫ్ కమాండర్ యోగిపాల్ మాట్లాడుతూ మహోయిస్టు ప్రాంతంలో మహిళలకు స్వయం ఉపాధితో జీవించాలని కుట్టు మిషన్ లు, టైలరింగ్ ట్రైనింగ్ ఇస్తున్న లిటిల్ కాస్ ఎన్జీఓ వారికీ ధన్యవాదములు తెలిపారు.

## గిరిజన విద్యార్థుల పదవ తరగతి ఫలితాలకు ఐటీడీఏ పి.ఓ. దిశానిర్దేశం



**భద్రాచలం, ఫిబ్రవరి 19. (మన వార్త ప్రతినిధి).**పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి ఫలితాలపై విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని ఆయన హెచ్చరించారు.గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో హెచ్ఎంలు, వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రతిరోజూ ఉదయం, రాత్రి తప్పనిసరిగా స్టడీ అవర్స్ నిర్వహించాలని, సబ్జెక్ట్ టీచర్లు సందేహ నివృత్తి చేయాలని ఆదేశించారు. ప్రీ ఫైనల్ పరీక్షల అనంతరం పేపర్ కరెక్షన్ సమయంలో విద్యార్థుల రాతపద్ధతిని పరిశీలించి లోపాలను సరిదిద్దాలని సూచించారు.విద్యార్థులకు పోషకాహారం అందించడం, తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, డార్మెటరీలను శుభ్రంగా ఉంచడం, ఎండాకాలం దృష్ట్యా ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులు తప్ప ఉపాధ్యాయులు సెలవులు పెట్టరాదని, అవసరమైతే ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏటీడీవోలు తమ పరిధిలోని పాఠశాలలను రాత్రిపూట సందర్శించి స్టడీ అవర్స్ పర్యవేక్షించాలని ఆదేశించారు.మార్చి మొదటి వారంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని, ప్రతి పాఠశాల నుంచి ఐదుగురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి సిద్ధం చేయాలని సూచించారు. మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పైచదువుల కోసం అవసరమైన మెటీరియల్ అందజేస్తామని తెలిపారు. జిపిఎస్ పాఠశాలలలో ఉద్దీపక వర్క్‌బుక్ నిర్వహణతో విద్యాభివృద్ధి మెరుగుపడినట్లు పేర్కొంటూ, అక్కడ కూడా పరీక్షలు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించిన పాఠశాలలకు అవసరమైన సహాయం అందిస్తామని చెప్పారు.పాఠశాలల ఫర్నిచర్, ఇతర అవసరాల కొనుగోలుకు విడుదల చేసిన నిధుల వినియోగంపై స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు సమగ్ర నివేదికలు సమర్పించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరమ్మత్తులకు సంబంధించిన పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు పరిశీలించి ధృవీకరణ పత్రాలు అందించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ మధుకర్, స్పెషల్ ఆఫీసర్లు, ఏసీఎంఓలు, ఏటీడీవోలు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు

## చిన్న శంకరంపేట మండలంలో బీఆర్ఎస్ కు షాక్, కాంగ్రెస్ లో భారీ చేరికలు....



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 19 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలో బి ఆర్ ఎస్ కు షాక్ తగిలింది చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల సత్యనారాయణ, ఉపసర్పంచ్ మల్లేష్ తోపాటు బిఆర్ఎస్ కు చెందిన మరో 50 మంది సూరారం గ్రామ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజు కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందని పార్టీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాజకుమార్ గౌడ్, చాకలి స్వామి, బోన రామస్వామి, గజం శేఖర్, అక్బర్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు,

# వృద్ధులు,వికలాంగులకు వీల్ చైర్లు,దుప్పట్లు అందజేత



**బెజ్జంకి, ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి )**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో క్రీ.శే కేడిక రాంరెడ్డి,సత్తవ్వల జ్ఞాపకార్థం కొడుకు బాల్ రెడ్డి,కోడలు నాగరాణి వీరు ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడినప్పటికి తమ స్వంత గ్రామానికి సేవాచేయాలనే ఉద్దేశంతో గుగ్గిళ్ల గ్రామంలో వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన ఫంక్షన్ హాల్ లో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల మల్లయ్య తో కలిసి గుగ్గిళ్ల,తిమ్మాయిపల్లి గ్రామాలకు చెందిన వృద్ధులకు,వికలాంగులకు దుప్పట్లు,వీలు చైర్లు,డ్రెస్సులు,స్టాండ్ స్టిక్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుగ్గిళ్ల గ్రామప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వివాహాది శుభకార్యాలకు మా యొక్క తండ్రి,తల్లీ జ్ఞాపకార్థం కీర్తిశేషులు కేడిక రామ్ రెడ్డి,సత్తయ్య పేరుమీదుగా ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం వల్ల సంతోషంగా ఉందని,ఎల్లప్పుడు గ్రామ ప్రజలందరికి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుగ్గిళ్ళ గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లయ్య మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడ్డ కొంత గ్రామంపై ఉన్న అభిమానంతో గతంలో గ్రామస్తులందరికీ ఉపయోగపడేలా సొంత నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మించి గ్రామంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేశారని, అలాగే గురువారం వృద్ధులకు,వికలాంగులకు తమ వంతు సహాయంగా 1,20,000 రూపాయలతో దుప్పట్లు, స్టాండ్లు, డ్రెస్సులు పంపిణీ చేసి దాన గుణాన్ని చాటిన వేడుక నాగరాణి బాల్రెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,చాడ వెంకటరెడ్డి,నిమ్మ సుధాకర్ రెడ్డి,సీత భూమయ్య,తిమ్మాయపల్లి దానబోయిన సత్తవ్వ పోచయ్య, వార్డు సభ్యులు దుశేట్టి రాజిరెడ్డి, పోతు భూలక్ష్మి, కొంకటి సంపత్,చాన గౌండ శ్రీనివాస్ రెడ్డి,కేడిక లచ్చిరెడ్డి,మైల బాలయ్య కేడిక శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బండలింగంపల్లి లో వివో బిల్డింగ్ నిర్మాణం పరిశీలన



**(మన వార్త ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట మండలం ఫి బ్రవరి 19 :**ఎల్లారెడ్డి పేట మండలం బండలింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వివో బిల్డింగ్ నిర్మాణాన్ని గురువారం ఎంపీడీఓ సత్తయ్య, స్థానిక సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ లు కలిసి గురువారం పరిశీలించారు, ప్రభుత్వ నిబంధన ప్రకారం నాణ్యతగా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని వాటర్ ఫ్లోరింగ్ చేయించాలని ఎంపీడీవో కాంట్రాక్టర్ ను ఆదేశించారు, అక్కడ ఉప సర్పంచ్ బొద్దు రాజు పంచాయతీ కార్యదర్శి కృష్ణ యాదవ్ కాంట్రాక్టర్ రాధారపు శంకర్ హౌసింగ్ ఇంజనీర్ చైతన్య వార్డ్ మెంబర్స్ దయాకర్ రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు

## స్వర్ణగిరిషుడికి ఘనంగా తిరుప్పావడ సేవ...



**-ఆహా ఏమి భాగ్యము శ్రీనివాసుడి కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉ ఒడడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం రోజు నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్న ప్రసాదాన్ని , లడ్డు , వడ తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖి లాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీవారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఎమ్మెల్యే కు మాయని మచ్చ తెస్తున్న అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులు



**కల్వకుర్తి. ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి.**కల్వకుర్తి నియోజకవర్గం లోని లింగసానిపల్లి గ్రామం నుండి పట్టపగలే బయలుదేరిన అక్రమ ఇసుక ట్రాక్టర్లు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు అక్రమ ఇసుక ట్రాక్టర్లు కల్వకుర్తి పట్టణం లోని ప్రధాన కూడలి గుండా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది. అధిక లోడు అధిక వేగంతో నెంబర్ ప్లేట్లు లేకుండా రవాణా జరుగుతుంది. ఈరోజు విశ్వసనీయ సమాచారం మేరకు గచ్చు బావి దగ్గర అక్రమ ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వస్తున్నాయని అలాగే అశోక టాకీస్ ముందున్న రోడ్డు నుండి అక్రమ ఇసుకతో నిండిన రెండు ట్రాక్టర్లు వెళ్లాయని కన్యకా పరమేశ్వరి టెంపుల్ ముందు నుండి అక్రమ ఇసుక తో నిండిన ట్రాక్టర్లు వెళ్తున్నాయని సమాచారం ఇచ్చిన కల్వకుర్తి పట్టణ ప్రజలు పైగా ఇసుక వాహనాలు ఆపితే మేము ఎమ్మెల్యే మనుషులం మా ప్రభుత్వం నడుస్తుంది మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అంటూ సమాధానం చెబుతున్నారని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరకడం లేదని ఇలా అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ దర్జాగా దొంగ చాటున లింగసానిపల్లి గ్రామం నుండి ప్రభుత్వ కట్టడాలకు ఇసుక అంటూ అక్రమ ఇసుక జోరుగా సాగుతుందని ఒక్క ఇసుక ట్రాక్టర్ 5800 నుండి 6000 వరకు వేస్తున్నారని దీనికి సంబంధిత అధికారులు పట్టించుకోని అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని కల్వకుర్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు

## స్వర్ణగేరీశున్నీ పాదాలను తాకిన భానుడి కిరణాలు...

**-మహత్తర ఘట్టాన్ని చూసి తరించిన భక్తజనులు...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19**స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రోజు అద్భుత ఆధ్యాత్మిక దృశ్యం ఆవిష్కృతమైంది. ఫిబ్రవరి 19న ఉదయం సరిగ్గా 7 గంటలకు సూర్య భగవానుడి కిరణాలు నేరుగా గర్భాలయంలోకి ప్రవేశించి స్వామివారి పాద పద్మాలను స్పర్శించాయి. గతంలో భీష్మ ఏకాదశి నాడు జరిగిన ఈ అపురూప ఘట్టం , నేడు మళ్ళీ పునరావృతమైంది. ఇది ఆలయ నిర్మాణ కౌశలానికి , ఆధ్యాత్మిక రహస్యానికి నిదర్శనమని భక్తులు కొనియాడారు. సూర్య కిరణాల వెలుగులో స్వామి వారి దివ్య మంగళ స్వరూపం దేదీప్యమానంగా వెలిగి పోయింది. ఈ అరుదైన దృశ్యాన్ని వీక్షించిన భక్తులు భక్తిపరవశంలో మునిగి పోయారు. ఈ 'సూర్య కిరణార్చన' మరో రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20 , 21 తేదీల్లో) కూడా ఉదయం 7 గంటలకు పునరావృతం అవుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ , గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు తెలిపారు.

## ప్రారంభమైన బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19**స్కోప్ స్వచ్ఛంద సంస్థ , మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి , బాలల హక్కుల పరిరక్షణ దిశగా ఒక కీలక ముందడుగు వేస్తూ బాల్య వివాహ ముక్త భారత్ ప్రచార రథాన్ని గురువారం రోజు ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించడం , బాలికల విద్య , భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం , చట్టపరమైన చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడం లక్ష్యంగా నిర్వహించ బడుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం , విద్య , భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపు నిచ్చారు. ప్రచార రథం ద్వారా గ్రామాలు , మండలాలు , పాఠశాలలు , కాలేజీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడతాయని , బాల్య వివాహాల నిషేధానికి సంబంధించిన చట్టాలు, ముఖ్యంగా బాల్య వివాహాల గురించి ప్రజలకు వివరించ బడుతుంది. అలాగే బాల్య వివాహాల సమాచారాన్ని తెలియజేయడానికి ఉపయోగపడే చైల్డ్ లైన్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి కూడా విస్తృత ప్రచారం చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ , మహిళా , శిశు అభివృద్ధి శాఖ , విద్యాశాఖ , కార్మిక శాఖ , జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ ప్రతి నిధులు , స్వచ్ఛంద సంస్థలు , ప్రజాప్రతినిధులు , విద్యార్థులు పాల్గొన్నారు. సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంపొందించి , ప్రతి బాలికకు విద్య , ఆరోగ్యం , సురక్షిత బాల్యాన్ని అందించాలనే సంకల్పంతో ఈ ప్రచార యాత్ర కొన సాగనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు , బాలరక్ష భవన్ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి , స్కోప్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య , సిడబ్ల్యూసి మెంబర్ శివరాజ్ , చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ దశరథ , హబ్ కో ఆర్డినేటర్ హర్ష , సీనియర్ సెక్రటరీ సోమేశ్ కుమార్ , స్కోప్ సంస్థ ప్రతి నిధులు నరసింహారాజు , అశ్విని , వెంకటేష్ , బాల రక్ష పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలకు హై రిస్క్ గర్భిణీ ట్రాకింగ్ నిర్వహణపై ప్రత్యేక శిక్షణ




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19** కమీషనర్ , హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ & మిషన్ డైరెక్టర్ తెలంగాణ హైదరాబాద్ ఆదేశానుసారం , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అర్మాన్ ట్రైనింగ్ బృందం , హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలకు,హై□రిస్క్ గర్భిణీ ట్రాకింగ్,నిర్వహణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో నార్మల్ డెలివరీలు పెరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఏఎన్ఎంలకు సూచించారు. ప్రతి గర్భిణి స్త్రీని గర్భధారణ మొదటి నెల నుంచే నమోదు చేసి , ఆమె ఆరోగ్య పరిస్థితిపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హై□రిస్క్ గర్భిణీ కేసులను ముందుగానే గుర్తించి , క్రమం తప్పకుండా ట్రాక్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లె దవాఖానల్లో సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల కొంతమంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళుతున్నారని , అక్కడ అవసరం లేకపోయినా భయపెట్టి సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనవసర సిజేరియన్ ఆపరేషన్లను అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉందని , వైద్యులు నార్మల్ డెలివరీలు జరిగేలా కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్మాన్ ట్రైనింగ్ బృందం , హైదరాబాద్‌కు చెందిన ట్రైనర్స్ డా. భవాని , డా. రోహిణి హై-రిస్క్ గర్భిణీ ప్రోటోకాల్స్‌పై సవివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో డా. యశోద , ప్రోగ్రాం అధికారి ( ఎంహెచ్ఎన్) , డా. రామకృష్ణ , ప్రోగ్రాం అధికారి (సిహెచ్&ఐ) , డా. వీణ , ప్రోగ్రాం అధికారి (ఎన్సిడి) , డా. వంశీ కృష్ణ , ప్రోగ్రాం అధికారి (ఎన్టిఈపి) , వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పీ.ఎం.శ్రీ నిధుల పనులు మార్చి 15 లోపు పూర్తి చేయాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19**పీ.ఎం.శ్రీ నిధుల నుండి మంజూరీ చేయబడిన పాఠశాలల్లో సివిల్ వర్క్స్ పనులను పెండింగ్ లేకుండా మార్చి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో పీఎం శ్రీ క్రింద చేపట్టిన పనులను ఎంత మేరకు పూర్తి చేయడం జరిగిందని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలకు మంజూరైన నిధులను నిబంధనల మేరకు ఎంత మేర నిధులు వినియో గించారని ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం పరిధిలో ఉన్న పాఠశాలలలో సైన్స్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్ , అదనపు తరగతి గదులు , లైబ్రరీ గదుల నిర్మాణం గురించి మంజూ రైన నిధులను పాఠశాలలలో ఉన్న పనులను పూర్తి చేయాలని , పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. కోటమర్తి , మల్లాపూర్ , భువనగిరి గంజ్ పాఠశాలలలో సమస్యలను గుర్తించి , ఇంజనీర్ వాటిని నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించేలా చూడాలని కలెక్టర్ ఇంజనీర్ ను ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం చేపట్టిన పనులను నిర్ణీత కాల వ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానో పాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ , డివిజనల్ ఇంజనీర్ శివకుమార్, ప్రధానో పాధ్యాయులు , అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో చత్రపతి శివాజీ 396వ, జయంతి వేడుకలు



**బెజ్జంకి,ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి )**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ, జయంతి వేడుకలను ఆరే సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి బెజ్జంకి మండల అఖిలపక్ష నాయకులు ముఖ్య అతిధిగా హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తన గురించి కాదు దేశం గురించి ఆలోచించాలని చెప్పిన గొప్ప యోధుడు శివాజీ మహారాజ్, అంతేకాకుండా భారతదేశంలో సతి సహగమనం పేరుతో మహిళలపై జరుగుతున్న అరాచకాన్ని అడ్డుకొని మహిళల చేత అన్నయ్య అని పిలవబడ్డ గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని, శివాజీ మహారాజ్ లాంటి ఎంతో మంది త్యాగఫలమే మనం ప్రజలం అనుభవిస్తున్న, స్వేచ్ఛ, స్వాతంత్రం, అలాంటి మహనీయులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తే 25 వేలు జరిమానా, పట్టిస్తే 5000 నిజరానా



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 19 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామ సభలో తీర్మానం చేశారు, కామారం తాండ సర్పంచ్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో మద్యపానాన్ని నిషేధించాలని ఎవరు కూడా విక్రయించరాదని తీర్మానం చేశారు, గ్రామసభ తీర్మానం ఉల్లంఘిస్తే మద్యం విక్రయిస్తే 25 వేల రూపాయల జరిమానాలతో పాటు పోలీస్ కేసు పెట్టనున్నట్లు అదే విధంగా మద్యం విక్రయించిన వారిని పట్టిస్తే 5000 రూపాయల నజరానా అందించనున్నట్లు సర్పంచ్ మోహన్ నాయక్ తెలిపారు, గ్రామంలో ఎవరు కూడా మద్యం విక్రయించకూడదని ఆయన సూచించారు. ఈనెల 25వ తేదీ నుండి అమలు చేయడం జరుగుతుందని గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానించినట్లు తెలిపారు.

## పీఎం శ్రీ మరియు బీసీ శ్రీరంగాపూర్ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ బృందం

**శ్రీరంగాపురం ఫిబ్రవరి 19 : (మన వార్త ప్రతినిధి)** జిల్లా విద్యాశాఖ తనిఖీ బృందం పీఎం శ్రీ శ్రీరంగాపూర్ పాఠశాలను బీసీ శ్రీరంగాపూర్ పాఠశాలను సందర్శించి పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థనా సమయానికే పాఠశాలకు చేరుకున్న తనిఖీ బృందం ప్రార్థనలో పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యాన్ని పరిశీలించారు. తరగతుల వారీగా ప్రారంభ పరీక్ష మొదలుకొని




నిర్మాణాత్మక మూల్యాంకనం-3 వరకు అన్ని పరీక్షల ప్రశ్నాపత్రాలు,మార్కులు,సీసీఈ రిజిస్టర్లు మరియు ఆన్లైన్ లో నమోదు చేసిన మార్కులను,ప్రశ్నాపత్రాల్లో ఉన్న మార్కులను సరిపోల్చి చేశారు. ప్రతి తరగతిని సందర్శించి పాఠ్య పుస్తకాలు,వర్క్ బుక్కులు మరియు నోటు పుస్తకాలను చెక్ చేశారు. తరగతి వారీగా,విషయాల వారీగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న కిచెన్ గార్డెన్,ప్రీ ప్రైమరీ ఔట్ డోర్ సామాగ్రి,బోధనోభ్యాసన పరికరాలు,గ్రంథాలయ పుస్తకాలు,మరుగుదొడ్లను పరిశీలించారు. ఇద్దరు ఉపాధ్యాయుల ఆదర్శ బోధనను పరిశీలించి నమోదు చేసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి నిర్మాణాత్మక సూచనలు:పాఠశాలకు సంబంధించి అన్ని అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన బృందం ఓవరాల్ గా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని, చదువులో వెనుక బడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రిజిస్టర్లు, రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. తనిఖీ బృందం నోడల్ అధికారిణి ప్రేమలత, సభ్యులు జితేందర్, నరేందర్ రెడ్డి, గసర్లు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు, ఉపాధ్యాయులు వసంతపురం రాజు,దామోదర్ బాబు, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు తస్లీం బేగం మరియు ప్రీ ప్రైమరీ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరిలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం రోజు మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించ బడ్డాయి. భువనగిరి పట్టణ హనుమాన్ వాడ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శివాజీ స్ఫూర్తి సందేశాలు కార్యక్రమ ప్రారంభంలో శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ధైర్యం , పరాక్రమం , స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని , దేశ రక్షణ కోసం చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.యువతలో దేశభక్తి , ధర్మ పరిరక్షణ , న్యాయం కోసం పోరాట స్ఫూర్తి పెంపొందించడంలో శివాజీ మహారాజ్ జీవితం ఆదర్శమని పేర్కొన్నారు. భారీ బైక్ ర్యాలీతో భువనగిరి పట్టణం జై భవాని జై శివాజీ శివాజీ మహారాజ్ కి జై నినాదాలతో యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. కాషాయ జెండాలతో, శివాజీ చిత్రాలతో అలంకరించిన వాహనాలు నగర వీధుల్లో ఆకర్షణీయంగా కనిపించాయి. ర్యాలీ మార్గమంతా ప్రజలు స్వాగతం పలుకుతూ హర్షధ్వానాలు చేశారు. స్థానిక ప్రజలు , యువత , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి భావనను చాటుకున్నారు. యువతకు స్ఫూర్తిహా సమాజానికి ఐక్యత శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత బలపడుతుందని , యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## గత ప్రభుత్వాలను తలదన్నేలా అభివృద్ధి చేపట్టాలి..



**– మేయర్ ను కార్పోరేటర్లకు ఘన సన్మానం...**
**–బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్...**


**కరీంనగర్,ఫిబ్రవరి19( మన వార్త ప్రతినిధి):**గత ప్రభుత్వాల తలదన్నేలా కరీంనగర్ నగరపాలక సంస్థను అభివృద్ధి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు. నూతనంగా ఎన్నికైన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను , 46వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున రాజేందర్ ను , 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం.లక్ష్మి ప్రకాష్ లకు తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం ఇచ్చి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో నిధులు మరలించారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో నగరపాలక సంస్థ అభివృద్ధి దిశగా కొనసాగించాలని , బీసీ సంక్షేమ సంఘం భవనానికి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని కోరాము అని అన్నారు. అన్ని డివిజన్ లో గెలుపొందిన కార్పొరేటర్లు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో పాటు తీసి సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## యాక్టివ్ కేస్ ఫైండింగ్స్-ఏసీఎఫ్ ప్రత్యేక హెల్త్ క్యాంప్....




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపడుతున్న యాక్టివ్ కేస్ ఫైండింగ్స్ కార్యక్రమం కింద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇటీవల డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నోడల్ అధికారి డీటీసీఓ డాక్టర్ వంశీకృష్ణ హాజరై గ్రామ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. క్యాంప్‌లో భాగంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా క్షయ , జ్వరాలు , రక్తపోటు , షుగర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడమే ఈ ఏసీఎఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించిన వైద్య బృందానికి , సహకరించిన గ్రామ పంచాయతీ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ బీమా చెక్ పంపిణీ..



**జమ్మికుంట, ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి):**వీణవంక మండలంలోని, కోర్కల్ గ్రామానికి చెందిన బుడిగే లింగమ్మ కుటుంబానికి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ అండగా నిలిచింది. గత మూడు సంవత్సరాల క్రితం లింగమ్మ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 'స్మార్ట్ బచత్ ప్లాన్' కింద ఏటా రూ. 15,000 చెల్లించేలా పాలసీ తీసుకున్నారు. అయితే ఆమె పాము కాటుకు గురై అకాల మరణం చెందింది. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ముందుకు వచ్చి, మృతురాలి భర్త బుడిగే కొమురయ్యకు రూ. 3.25 లక్షల విలువైన బీమా చెక్కును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు తన చేతుల మీదుగా ఈ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపద సమయంలో బీమా పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్, ఎస్‌బీఐ లైఫ్ మిత్ర కర్ర రమణారెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ సాక్షిగా మాటిస్తున్నా..



**జమ్మికుంట, ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి):**ఛత్రపతి శివాజీ సాక్షిగా మాటిస్తున్నా యువతకు,పట్టణ ప్రజలకు అండగా ఉంటూ పట్టణ అభివృద్ధికి పాటుపడతానని మున్సిపాలిటీ నూతన చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్) అన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ 396వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్ ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ప్రజలకు ఇచ్చిన సందేశం అన్నిటికొంటే ముందు దేశం తరువాత గురువు,తర్వాత తల్లిదండ్రులు,తరువాత పరమేశ్వరుడు, కనక ముందు తన గురించి కాదు దేశం గురించి ఆలోచించాలని చెప్పిన గొప్ప యోధుడు శివాజీ మహారాజ్, అంతేకాకుండా భారతదేశంలో సతి సహగమనం పేరుతో మహిళలపై జరుగుతున్న అరాచకాన్ని అడ్డుకొని మహిళల చేత అన్నయ్య అని పిలవబడ్డ గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని చెప్పారు.శివాజీ మహారాజ్ లాంటి ఎంతో మంది త్యాగఫలమే మనం అనుభవిస్తున్న, స్వేచ్ఛ, స్వాతంత్రం, అలాంటి మహనీయులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమములో ఛైర్మెన్ దిలీప్ తోపాటు ముఖ్య అతిథులుగా నూతన కౌన్సిలర్ లు కొలకాని రాజకుమారి రాజు, కోలుగూరి సురేష్, కుతాడి తిరుపతి, అరె సంక్షేమ సంఘం నాయకులు,తదితరులు, యువత,ప్రజలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి);**హిందూ సామ్రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ 390 పైగా యుద్ధాలు చేసి ప్రతి ఒక్క యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరుగని మహాయోధుడు అని శౌర్యం పరాక్రమం ధర్మ పాలనకు చత్రపతి శివాజీ మహారాజ్ చిహ్నం అన్నారు. జిల్లా అధ్యక్షులు రామారావు వచ్చినటువంటి ప్రముఖులకు శాలువాతో సన్మానం చేసి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు అదర్ సండే నాగేశ్వరరావు ఇంగిలే ప్రభాకర్ రావు బాబురావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యం ప్రపంచ దేశాలకు దాటిన మహా పురుషుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పర స్త్రీల పట్ల శివాజీ వ్యవహరించిన తీరును ప్రజలకు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు కోరారు. ముఖ్య అతిధిగా మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కౌన్సిలర్ కొలకాని రాజకుమారి– రాజు, కొలుగూరి సురేష్ కుడితాది తిరుపతి ప్రముఖులు అందరూ చత్రపతి యొక్క యుద్ధ నైపుణ్యాన్ని తన పరాక్రమాన్ని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ప్రాంత అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు అందరం కలిసి కట్టుగా ఉండి ప్రాంత అభివృద్ధి చేసుకోవాలని కోరారు మొట్టమొదటిసారిగా హిందూ సామ్రాజ్య స్థాపకుని యాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రమేష్, సలీం శ్రీకాంత్,తిరుపతి,వెంకటేష్ వినయ్, రాకేష్, చింటు రంజిత్, విష్ణు ఆరే సంక్షేమ సంఘం నాయకులు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు యువత పెద్ద సంఖ్యలో,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని లిఫ్ట్,రోగులు అవస్థలు..




**జమ్మికుంట/హుజురాబాద్,ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి):**హుజూరాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో లిఫ్ట్ పనిచేయక పోవడంతో,బాలింతలు,గర్భిణీ స్త్రీలకు,వృద్ధులు నానా అవస్థలు పడ్డారు.లిఫ్ట్ ను అధికారులు రిపేర్ చేయించకపోవడంతో ఉండడం వలన ఆపరేషన్ అయిన మహిళలు గర్భిణీ స్త్రీలు డెలివరీ అయిన మహిళలు కష్టపడుకుంటూ రెండు అంతస్తు నుంచి కిందికి దిగుతున్నారు.రోగుల ఇబ్బందులు పడకుండా,ఆసుపత్రి సూపర్నెంట్ స్పందించి వెంటనే రిపేర్ చేయించాలని ప్రజా సంఘాల ప్రతినిధి వేల్పుల ప్రభాకర్ కోరారు.అదే ప్రైవేట్ హాస్పటల్ అయితే మేనేజ్మెంట్ స్పందించి వెంటనే ఐదు నిమిషాలలో రిపేర్ చేయించిస్తారు,గవర్నమెంట్ ఆసుపత్రిలో నిర్లక్ష్యం వహించద్దని ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నూతన చైర్మెన్ కు సన్మానాల వెల్లువ..



**జమ్మికుంట, ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాల్ చైర్మెన్ గా ఎన్నికైన ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ను ప్రైవేట్ వైద్యులు,ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు,ఆర్తి దారుల సంఘ తో పాటు పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం...



**–పొంచి ఉన్న ప్రమాదం...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి):**
మున్సిపాలిటీ ప్రక్కన నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రమాదకరశీగా తయారైంది. పట్టణ ప్రజలకు తాగు నీరు అందించడానికి మున్సిపాలిటీ ప్రక్కన వాటర్ ట్యాంక్ నిర్మించారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ సమయంలో,అలాగే నీటి పైపులు అమర్చే సమయంలో ఏర్పాటు చేసిన కర్రలు ప్రమాదకరశీగా తయారయ్యాయి.కర్రలను తొలగించకపోవడంతో ఏ క్షణానైనా కింద పడే అవకాశం ఉంది.కొన్ని కర్రలు వూడి పోవడానికి సిద్ధంగా ఉన్నాయి.సిబ్బంది పైన గాని,ప్రజల పైన గాని పడి ప్రమాదం జరుగుతుందేమో అని భయాందోళనకు గురవుతున్నారు.నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని,అధికారులు స్పందించి వెంటనే ప్రమాదకరమైన కర్రలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## మోచి సంఘం ఆధ్వర్యంలో 20 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ కు ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 20వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కౌన్సిలర్ గా ఘన విజయం సాధించి మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన అత్తెల్లి శ్రీనివాస్ ను గురువారం నాడు వారి స్వగృహంలో గజ్వేల్ పట్టణ మోచి సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మెచి సహాయ కార్యదర్శి బైరి రవి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సింది యాదగిరి, క్యాషియర్ సింది నరేష్, సుశీల్, ముఖ్య సలహాదారులు కోళ్లెం ప్రభాకర్, గడ్డమీది ఆనంద్, సభ్యులు బైరి ప్రభాకర్, ఎస్.రమేష్, బి.నాగరాజు, ఎస్.శ్రీనివాస్, డి.ప్రభాకర్, బి.ఋషి కుమార్, బి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ ను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ దంపతులకు అభినందనలు తెలిపి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందించి ప్రజల ఆదరణ పొందాలని సూచించడం జరిగిందని అన్నారు

## గ్రీవెన్స్ లో ప్రజల నుండి అర్జీల స్వీకరణ...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గురువారం రోజు గ్రీవెన్స్ లో ప్రజల నుండి అర్జీలు తీసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంత రావు. మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పలు సమస్యలపై ప్రజల నుండి వినతులు వచ్చాయి. వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించిన కలెక్టర్.. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంకు చెందిన ఏలూరి పద్మ తన భర్త చనిపోయి 7 సంవత్సరాలు గడిచిన తనకు వితంతు పెన్షన్ రావడంలేదని , భర్తకు వికలాంగుల పెన్షన్ వచ్చేది అని , అది రద్దుచేసి వితంతువు పింఛన్ మంజూరు చేయాలని ఫిర్యాదు చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపట్టాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. రఘునాథపురంలోని ప్రాథమిక విద్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు , వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్న నాణ్యమైన విద్య , ఉత్తీర్ణత శాతం , మౌలిక వసతులు వంటివి తల్లిదండ్రులకి అవగాహన కల్పించి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా అవగాహన కల్పించామని తదను గుణంగా 1వ తరగతి నుండి 5 వ తరగతి వరకు సరిపోను కావలసిన మౌలిక వసతులను కల్పించాలని తెలియజేయగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ ఈ పంచాయతీ రాజ్ ను తక్షణమే ప్రపోజల్ సిద్ధం చేయాలని ఆదేశించారు.పోచంపల్లి మండలంలోని పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత 4 నెలల నుండి 9 నెలల వరకు వేతనాలు రాక ఇబ్బంది పడుతున్న సిబ్బందికి వెంటనే వేతనాలు చెల్లించాలని ఫిర్యాదు చేయగా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి కార్మికుల ఇబ్బందులు పరిష్కరించుటకు ఆదేశాలు జారీ చేశారు.

# నేటి బంగారం ధరలు



**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలోని బంగారం, వెండి మార్కెట్లో నేడు ధరలు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, విదేశీ మారక మార్పులు, పెట్టుబడి ధోరణుల ప్రభావంతో పసిడి ధరలు కొత్త గరిష్ఠ స్థాయిలను నమోదు చేస్తున్నాయి. గురువారం నాటి వ్యాపారంలో ధరలు ఒక్కసారిగా ఎగసిపడటంతో కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ. 2,290 పెరిగి ప్రస్తుతం రూ. 1,56,490 వద్ద కొనసాగుతోంది. అలాగే ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 2,100 మేర పెరిగి 10 గ్రాములకు రూ. 1,43,450 కు చేరింది. ఇటీవల కొద్ది రోజులుగా కొనసాగుతున్న పెరుగుదల ధోరణి నేడు మరింత స్పష్టంగా కనిపించింది. ఇక వెండి ధర కూడా భారీగా పెరిగింది. కిలో వెండిపై రూ. 10,000 పెరుగుదల నమోదై ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 2,70,000 వద్ద ఉంది. బంగారం ధరల పెరుగుదలతో పాటు వెండి కూడా అదే దిశగా కదులుతుండటంతో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఇవే ధరలు అమలులో ఉన్నట్లు వ్యాపార వర్గాలు వెల్లడించాయి. ధరలు మరింత పెరిగే అవకాశముందనే అంచనాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులు తగిన సమయాన్ని పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# భారత సముద్ర గర్భాన్ని టార్గెట్ చేసిన గూగుల్...





**న్యూఢిల్లీ** ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రముఖ సాంకేతిక సంస్థ గూగుల్ భారత్‌ను కేంద్రంగా చేసుకుని విస్తృత మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికను ప్రకటించింది. సముద్ర గర్భంలో అధిక సామర్థ్యం గల సమాచార ప్రసార కేబుళ్లు ఏర్పాటు చేసి భారత్‌ను అమెరికా సహా పలు దేశాలతో నేరుగా అనుసంధానించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. సంస్థ ప్రధాన అధికారి సుందర్ పిచాయ్ న్యూఢిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు శిఖరాగ్ర సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుసుకుని సాంకేతిక సహకారం, భవిష్యత్ అభివృద్ధి దిశపై చర్చించారు. ఈ ప్రణాళికలో భాగంగా మూడు ప్రధాన సముద్ర గర్భ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా భారత్‌ను సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాలతో అనుసంధానించనున్నారు. అదేవిధంగా అమెరికా, భారత్ మరియు దక్షిణ అర్ధగోళ ప్రాంతాలను కలుపుతూ నాలుగు ఆప్టికల్ తంతు మార్గాలు నిర్మించనున్నారు. విశాఖపట్నం నుంచి దక్షిణాఫ్రికా, సింగపూర్ దేశాలకు నేరుగా సమాచార తంతువులు ఏర్పాటు చేయడం ద్వారా తూర్పు తీర నగరాన్ని అంతర్జాతీయ సముద్ర గర్భ ద్వారంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు ముంబై, చెన్నై ప్రాంతాల్లోనే ప్రధాన కేబుల్ దిగుబడులు ఉండగా, విశాఖపట్నం చేరికతో భౌగోళిక విస్తరణతో పాటు సమాచార భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పశ్చిమ తీరంలో ముంబై నుంచి పశ్చిమ ఆస్ట్రేలియా వరకు కొత్త మార్గం ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుత వ్యవస్థకు మరింత బలం చేకూరనుంది. అధిక సామర్థ్యం గల సముద్ర గర్భ కేబుళ్లు ఏర్పడటంతో వేగవంతమైన, తక్కువ వ్యయంతో కూడిన అంతర్జాల సేవలు విస్తరించనున్నాయి. దీని ద్వారా ఉత్పాదకత, వాణిజ్యం, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని సంస్థ వెల్లడించింది. ఈ ప్రాజెక్టులతో పాటు ప్రజా సేవల మెరుగుదల కోసం సుమారు ముప్పై మిలియన్ అమెరికా డాలర్లు, శాస్త్రీయ పరిశోధనలకు మరో ముప్పై మిలియన్ అమెరికా డాలర్లు వెచ్చించనున్నట్లు సంస్థ తెలిపింది. అలాగే కృత్రిమ మేధస్సు రంగంలో స్థానిక నమూనాల అభివృద్ధి కోసం గూగుల్‌కు చెందిన పరిశోధనా విభాగం భారత ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాన్ని ప్రారంభించనుంది.

# ఎయిర్‌టెల్ వినియోగదారులకు షాక్..




**న్యూఢిల్లీ** దేశంలోని ప్రముఖ దూరవాణి సేవల సంస్థ ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు ప్రకటించిన ప్రముఖ కృత్రిమ మేధస్సు ఆధారిత శోధన వేదిక పర్‌ప్లెక్సిటీ ప్రో ఉచిత వార్షిక సభ్యత్వ ఆఫర్‌ను నిలిపివేసింది. గత సంవత్సరం జూలైలో కోట్లాది వినియోగదారులకు భారీ విలువ గల ఈ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ, ఇప్పుడు కొత్త వినియోగదారులకు ఈ సదుపాయాన్ని పూర్తిగా నిలిపివేసినట్లు ప్రకటించింది. సుమారు పదిహేడు వేల రూపాయల విలువైన వార్షిక సభ్యత్వాన్ని ఉచితంగా అందిస్తామని గతంలో వెల్లడించిన సంస్థ, ఫిబ్రవరి 18, 2026 తర్వాత ఈ ఆఫర్‌ను ముగించింది. జనవరి 16 లోపు ఆఫర్‌ను వినియోగించుకున్న వారికి మాత్రమే ఈ సేవలు కొనసాగనున్నాయి. పాత వినియోగదారులకు హెచ్చరిక ఇప్పటికే సభ్యత్వాన్ని ప్రారంభించిన వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సేవలను కొనసాగించేందుకు అనువర్తనం ద్వారా చెల్లింపు వివరాలు లేదా రుణ కార్డు సమాచారం కోరుతున్నట్లు తెలుస్తోంది. ఉచిత కాలపరిమితి ముగిసిన తర్వాత స్వయంచాలకంగా రుసుము వసూలు అయ్యే అవకాశం ఉండటంతో, అవసరం లేని వారు ముందుగానే సభ్యత్వాన్ని రద్దు చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.
కొత్తగా సృజనాత్మక సేవల ఆఫర్ పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యం ముగియడంతో ఎయిర్‌టెల్ తన వినియోగదారుల కోసం అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మార్కెట్‌లో సుమారు నాలుగు వేల రూపాయల విలువ కలిగిన ఈ ప్రణాళికను ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ మరియు బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు పన్నెండు నెలల పాటు ఉచితంగా పొందవచ్చు. సంస్థకు చెందిన ధన్యవాదాల అనువర్తనం ద్వారా ఈ సదుపాయాన్ని పొందవచ్చని వెల్లడించింది. భారతదేశంలో కృత్రిమ మేధస్సు వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ, కోట్లాది వినియోగదారులకు అధిక వ్యయంతో కూడిన సభ్యత్వాలను ఉచితంగా అందించడం సంస్థపై ఆర్థిక భారం మోపుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. వ్యయ నియంత్రణ చర్యలలో భాగంగానే ఈ కీలక మార్పులు చేపట్టినట్లు సమాచారం.

# రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి ఏఐ రంగంలో రిలయన్స్ గ్రూప్ సంచలనం



**ముంబై** దేశంలో కృత్రిమ మేధస్సు రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రిలయన్స్ సమూహం భారీ పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. రాబోయే ఏడు సంవత్సరాల్లో కృత్రిమ మేధస్సు రంగంలో రూ. 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ అధినేత ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఈ పెట్టుబడి కేవలం వ్యాపార లాభాల కోసమే కాకుండా, దేశ నిర్మాణానికి దీర్ఘకాలిక ఆర్థిక విలువను సృష్టించేందుకేనని ఆయన స్పష్టం చేశారు. దృష్టిలో ఉంచుకుని మరింత విస్తరణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. హరిత విద్యుత్‌పై దృష్టి సంస్థకు ఉన్న హరిత విద్యుత్ సామర్థ్యాన్ని వినియోగించి కృత్రిమ మేధస్సు రంగానికి తక్కువ వ్యయంతో శక్తి అందించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మరియు కచ్ ప్రాంతాల్లోని సౌర విద్యుత్ కేంద్రాల నుంచి దాదాపు 10 గిగావాట్ల హరిత శక్తి సిద్ధంగా ఉందని వెల్లడించారు. దీని ద్వారా శక్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అంచు గణన వ్యవస్థ దేశవ్యాప్తంగా అంచు గణన వ్యవస్థను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాల వరకు కృత్రిమ మేధస్సు సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో వేగవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అన్ని భారతీయ భాషల్లో ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని అంబానీ పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాలను తగ్గించదని, కొత్త నైపుణ్యాలతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భరోసా ఇచ్చారు. దేశంలోని నూతన సంస్థలు, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలతో పాటు ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక సంస్థలతో భాగస్వామ్యంగా పనిచేస్తామని వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు శతాబ్దంలో భారత్‌ను ముందంజలో నిలిపే దిశగా రిలయన్స్ సమూహం కీలక అడుగు వేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విజయ్ రష్మిక పెళ్లి కార్డ్ బాక్స్‌లో విలువైన కానుకలు..




**హైదరాబాద్** టాలీవుడ్‌లో అభిమానులు ఎంతో ప్రేమగా చూసే జంటగా పేరుగాంచిన విజయ్ దేవరకొండ – రష్మిక మందాన వివాహ వేడుకలకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నగరంలోని ఓ అద్భుతమైన రాజభవనంలో ఈ వివాహం సన్నిహిత కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల సమక్షంలో జరుగనుందని తెలుస్తోంది. అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ తారాగణ హోటల్‌లో విందు వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే పెళ్లి ఆహ్వాన పత్రికలను ఎంపిక చేసిన అతిథులకు అందజేస్తున్నారు. అయితే ఈ ఆహ్వాన పత్రిక రూపకల్పనే ఇప్పుడు చర్చనీయాంశమైంది. సాధారణ కార్డు తరహాలో కాకుండా ప్రత్యేకంగా రూపొందించిన విలాసవంతమైన పెట్టెలో ఆహ్వాన పత్రికను పంపిస్తున్నారు. ఈ ప్రత్యేక పెట్టెలో పెళ్లి కార్డుతో పాటు అతిథులకు అనేక కానుకలను కూడా చేర్చారు. రష్మిక ప్రారంభించనున్న సువాసన ద్రవ్యం శ్రేణికి సంబంధించిన "నేషనల్ క్రష్" పేరుతో చిన్న సువాసన సీసాను అందిస్తున్నారు. అదనంగా చేతులు, కాళ్ల సంరక్షణకు ఉపయోగించే ఆయుర్వేద క్రీమ్‌ను కూడా ఉంచారు. విజయ్‌కు చెందిన ప్రసిద్ధ "రౌడీ" బ్రాండ్ దుస్తులలో ఒక ప్రత్యేక పైదుస్తిని పెట్టెలో చేర్చినట్లు సమాచారం. అలాగే జీడిపప్పు ప్యాకెట్, మిఠాయిల పెట్టెను కూడా అందిస్తున్నారు. ఈ విలాసవంతమైన ఆహ్వాన పెట్టె తయారీకి గణనీయమైన వ్యయం అయ్యి ఉండవచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఉదయ్‌పూర్‌లో జరిగే వివాహం సంప్రదాయబద్ధంగా, రాజసంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ విందు వేడుకకు టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖులు, రాజకీయ నాయకులు కూడా హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. మొత్తానికి ఈ ప్రముఖుల వివాహం ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి అభిమానుల్లో రోజురోజుకు పెరుగుతోంది.

## వాస్తు పిచ్చోడిగా శ్రీ విష్ణు ఆకట్టుకుంటున్న 'విష్ణు విన్యాసం' టీజర్




**హైదరాబాద్** టాలీవుడ్‌లో విలక్షణమైన పాత్రలతో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ విష్ణు మరో వినోదాత్మక చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన నటించిన విష్ణు విన్యాసం చిత్రానికి సంబంధించిన టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. ఈ చిత్రంలో శ్రీ విష్ణు 'చిన్నూ' అనే పాత్రలో కనిపిస్తున్నారు. జాతకాలు, వాస్తుపై అతనికి ఉన్న అతిశయ నమ్మకం కారణంగా చోటుచేసుకునే పరిణామాలు కథకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. చిన్న విషయానికీ వాస్తు కారణం చూపించే అతని స్వభావం చుట్టూ తిరిగే సంఘటనలు నవ్వులు పూయిస్తున్నాయి. దర్శకుడు యదునాథ్ మారుతీ రావు ఈ చిత్రాన్ని ఒంగోలు నేపథ్యంతో తెరకెక్కించారు. అక్కడి ప్రత్యేక యాస, సంభాషణలు టీజర్‌లో ప్రత్యేకంగా నిలిచాయి. శ్రీ విష్ణు తన సహజ హాస్యంతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కథానాయికగా నయన్ సారిక నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతాన్ని రధన్ అందిస్తున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ నాయుడు జి నిర్మిస్తున్నారు. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2026న విడుదల కానుంది. ఇదిలా ఉండగా, శ్రీ విష్ణు నటించిన మరో చిత్రం మృత్యుంజయ ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. వరుసగా రెండు రోజుల్లో రెండు చిత్రాలు విడుదల కావడం విశేషంగా మారింది.

## మహిళా క్రికెట్‌లో మహారాణి..




**హైదరాబాద్** వన్డే ప్రపంచకప్ విజయంతో భారత మహిళా క్రికెట్ సుదీర్ఘ కలను సాకారం చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ మరో చారిత్రాత్మక ఘనతను అందుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్‌గా నిలిచి అరుదైన రికార్డు సృష్టించింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో ఆమె ఈ మైలురాయిని అందుకుంది. న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ రికార్డును అధిగమిస్తూ 356వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన భారత కెప్టెన్ చరిత్రలో నిలిచింది. ఇప్పటివరకు ఆమె ఆరు టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20 మ్యాచ్‌లు ఆడింది. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్ల జాబితాలో ఎలీసా పెర్రీ 349, మిథాలీ రాజ్ 333, చార్లొట్టే ఎడ్వర్డ్స్ 309, సోఫీ డెవినె 305 మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన హర్మన్‌ప్రీత్, తక్కువ కాలంలోనే మూడు ఫార్మాట్లలోనూ కీలక ఆటగాడిగా ఎదిగింది. 2012లో తొలిసారి ఆసియా కప్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. 2016లో మూడు ఫార్మాట్లకూ సారథిగా ఎంపికైంది. ఆమె నాయకత్వంలో భారత జట్టు 2020లో పొట్టి ప్రపంచకప్ ఫైనల్ చేరి చరిత్ర సృష్టించింది. తాజాగా వన్డే ప్రపంచకప్ గెలిపించి దేశానికి తొలి ప్రధాన అంతర్జాతీయ కప్పును అందించింది. పంజాబ్ రాష్ట్రంలోని మొగా గ్రామంలో 1989 మార్చి 8న జన్మించిన హర్మన్‌ప్రీత్ చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుంది. తండ్రి హర్మీందర్ సింగ్ ప్రోత్సాహంతో క్రికెట్‌ను లక్ష్యంగా ఎంచుకుంది. కమల్దీష్ సింగ్ సోధీ శిక్షణలో అబ్బాయిలతో కలిసి సాధన చేస్తూ తన ప్రతిభను మెరుగుపరుచుకుంది. దూకుడైన ఆటతీరుతో మధ్య క్రమంలో జట్టుకు బలంగా నిలిచింది. దేశీయ స్థాయిలోనూ ఆమె సత్తా చాటింది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు నాయకత్వం వహించి రెండు కప్పులు సాధించి పెట్టింది. స్థిరమైన ప్రదర్శన, ధైర్యవంతమైన నాయకత్వంతో మహిళా క్రికెట్‌లో మహారాణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిలిచింది.

## వరుస వికెట్లతో వరుణ్ చక్రవర్తి అరుదైన రికార్డ్




**అహ్మదాబాద్** టీమిండియా స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అంతర్జాతీయ టీ20ల్లో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో వికెట్లు తీసిన తొలి భారత స్పిన్నర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డును సమం చేశాడు. టీ20 ప్రపంచ కప్ 2026లో అద్భుత ఫామ్‌లో ఉన్న వరుణ్, ఇప్పటివరకు తొమ్మిది వికెట్లు పడగొట్టి జట్టుకు కీలకంగా మారాడు. బుధవారం అహ్మదాబాద్ వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు సాధించడం ద్వారా ఈ రికార్డును అందుకున్నాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన పోరులో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. తన మిస్టరీ స్పిన్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టిన వరుణ్, పవర్‌ప్లే చివరి ఓవర్ నాలుగో బంతికి నెదర్లాండ్స్ ఓపెనర్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వికెట్‌తో అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా 17 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ తీసిన తొలి భారత స్పిన్నర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇదివరకు అర్ష్‌దీప్ సింగ్ జూన్ 2024 నుంచి డిసెంబర్ 2025 మధ్య వరుసగా 17 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ సాధించి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు వరుణ్ కూడా అదే స్థాయిని అందుకున్నాడు. 2025 నుంచి నెదర్లాండ్స్ మ్యాచ్ వరకు వరుసగా 17 మ్యాచ్‌ల్లో మొత్తం 31 వికెట్లు పడగొట్టి తన స్థిరత్వాన్ని చాటాడు. ఈ జాబితాలో మూడో స్థానంలో టీమిండియా మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా ఉన్నాడు. ఆయన వరుసగా 13 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ సాధించాడు. వరుణ్ చక్రవర్తి ప్రదర్శనతో టీమిండియా బౌలింగ్ విభాగం మరింత బలపడిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com